నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | సెప్టెంబర్ 16.2024 | www.navatelangana.com

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 8 గంటలకు నల్లగొండకు చేరుకుంటారు. అనంతరం గణపతికి ప్రత్యేకపూజలు చేసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.

ముస్లీం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సబ్ర్ (సహనం), సిద్క్ (సత్యనిష్ఠ) తహారత్ (పవిత్రత) జకాత్ (సహాయం) రహ్మా (దయ) అనే పంచ సూత్రాలు మానవీయ జీవితానికి బాటలు వేస్తాయని ఆయన పేర్కొన్నారు.ప్రతీ ముస్లీం సోదరుడు ఆ ప్రవక్త ప్రవచించిన సన్మార్గాలను పాటిస్తూ పవిత్ర మిలాద్-ఉన్-నబీ పండగను జరుపుకోవాలని ఆయన సూచించారు.

నేడు సాగర్ సందర్శించనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను సోమవారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే కుటుంబ సమేతంగా సందర్శించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్, నాగార్జునకొండ మ్యూజియం, బుద్ధవనాన్ని సందర్శించనున్నారు. వీరితో పాటు ప్రధాన న్యాయమూర్తి ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎండి అలీ మహమ్మద్ సర్ఫరాజ్ కూడా రానున్నారు.తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధానన్యాయమూర్తి సాగర్ సందర్శన సందర్భంగా నల్లగొండ జిల్లా న్యాయశాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ ,పర్యాటక శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

అక్షరం.. చాలా దూరం

- నల్లగొండ జిల్లాలో మెరుగుపడని అక్షరాస్యత
- గత జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 14వ స్థానంలో జిల్లా
- త్వరలో ప్రారంభం కానున్న ఎన్ఐఎల్‌పి ప్రోగ్రాం
- 40,771 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మనిషి భవితవ్యానికి, ప్రపంచ ప్రగతికి మార్గదర్శకంగా, దేశ భవితవ్యానికి సజీవ సాక్ష్యంగా నిలిచేదే అక్షరం. ఇంతటి విలువైన అక్షర సంపద నల్లగొండ జిల్లాలో ఇంకా ఎందరికో చేరువ కావడంలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసినా పరిస్థితి మెరుగుపడటం లేదు. అక్షరాస్యత 63.70 శాతానికి మించడం లేదు. 2018 నుంచి సాక్షర భారత్ కార్యక్రమం నిలిచిపోగా, తిరిగి ఎలాంటి ప్రత్యేక కార్యక్రమాలూ చేపట్టలేదు. నల్లగొండ జిల్లా అక్షరాస్యత శాతం రాష్ట్రంలోనే 14 వ స్థా నంలో వుండి అత్యల్పంగా ఉంది.

మహిళలే అధికం..

నల్లగొండ జిల్లాలో నిరక్షరాస్యుల సంఖ్య ఎక్కువగానే ఉంది. 2011లో నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారం నల్లగొండ జిల్లాలో 8,18,306 మంది పురుషులు, 8,00,110 స్త్రీలు మొత్తం 16,18 416 జనాభా ఉంది. కాగా జిల్లాలో అక్షరాస్యత శాతం 63.70గా వుంది. అయితే ఇందులో పురుషుల అక్షరాస్యత శాతం 73.85 కాగా, మహిళల అక్షరాస్యత శాతం 53.41 గా తక్కువగా ఉంది.పేదరికం, అవగాహనా లోపం కారణంతో ప్రధానంగా నల్లగొండ జిల్లాలోని నేరేడు కొమ్ము, తిరుమలగిరి, సాగర్, అడవిదవులపల్లి, చందంపేట, మండలాలలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది.

నవ భారత సాక్షరత అమలు చేస్తేనే..

అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి 2010 నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,172 గ్రామ పంచయతీలలో సాక్షరభారత్ కేంద్రాలలో సుమారు 2400 మంది గ్రామ సమన్వయకర్తలను ఏర్పాటు చేసి, అక్షరాలు నేర్పించింది. ఎనిమిదేళ్ల పాటు ఈ కార్యక్రమం అమలు చేసినా ఆశించిన ప్రగతి కనిపించలేదు. దీంతో 2018లో కార్యక్రమం నిలిచిపోయింది. 2022 నుంచి కేంద్ర ప్రభుత్వం వయోజనులకు అక్షరాలు నేర్పించడానికి నవ భారత సాక్షరత(న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) కార్య క్రమానికి శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా ఏటా కోటి మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నది ఈ పథకం లక్ష్యం. అయితే.. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేక ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదు.

2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో అక్షరాస్యత శాతం..

అడవిదేవులపల్లి 48 శాతం, అనుముల 65, చందంపేట 48, చండూరు 61, చింతపల్లి 56, చిట్యాల 67, దామరచర్ల 58, దేవరకొండ 64, గుండ్లపల్లి, గుర్రంపోడు 55, కనగల్ 59, కట్టంగూరు 63, కేతేపల్లి 62, కొండమల్లేపల్లి 56, మాడుగులపల్లి 62, మర్రిగూడ 58, మిర్యాలగూడ 73, మునుగోడు 59, నకిరేకల్ 70, నల్లగొండ 80, నాంపల్లి 51, నార్కట్పల్లి 67, నేరేడు కొమ్ము 45, నిడమనూరు 64, పెద్ద ఆడిసర్లపల్లి 53, పెద్దవూర 61, శాలిగౌరారం 62, తిప్పర్తి 63, త్రిపురారం 61, తిరుమలగిరి సాగర్ 47, వేములపల్లి 64 శాతంగా అక్షరాస్యత శాతం ఉంది.

40,771 మందికి అక్షరాలు నేర్పించడమే లక్ష్యం..

నల్లగొండ జిల్లాలో నవభారత సాక్షరత (ఎన్ ఐ ఎల్ పి) కార్యక్రమం త్వరలో ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి నల్లగొండ జిల్లాకు 40771 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని టార్గెట్ ఇచ్చారు. ఇందులో 16,308 మంది పురుషులు కాగా, 24463 మంది మహిళలు ఉన్నారు. అధికారులు ఇప్పటికే మండలాల వారిగా సర్వేను ప్రారంభించారు. సర్వే పూర్తయిన అనంతరం ఆయా గ్రామాలలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఆ పై చదువులు చదివిన యువతతో నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పించనున్నారు. నవభారత సాక్షరత కార్యక్రమం దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాలలో 2022లో ప్రారంభమై 2027 వరకు కొనసాగుంది. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 2024 నుండి ప్రారంభం కానుంది. ఇప్పటికే దీనికి సంబంధించి ఉల్లాస్ యాప్ ను అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు.

కేటగిరీల వారీగా..

జిల్లాకు ఇచ్చిన 40,771 టార్గెట్‌లో ఎస్సీ కేటగిరీకి సంబంధించి 2,936 మంది పురుషులు, 4,403 మంది మహిళలు, ఎస్టి కేటగిరికి సంబంధించి 1,957 మంది పురుషులు కాగా 2,936 మంది మహిళలు ఉన్నారు. అదేవిధంగా మైనార్టీకి సంబంధించి 362 మంది పురుషులు కాగా 543 మంది మహిళలు, ఓబీసీకి సంబంధించి 4702 పురుషులు కాగా 7053 మహిళలు ఉన్నారు.

ఆదేశాలు రాగానే అమలు: మమత (జిల్లా ప్రాజెక్టు అధికారి)

వయోజనులకు అక్షరాలు నేర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నవభారత సాక్షరత కార్యక్రమం అమలుకు చేయాలని ఆదేశాలిచ్చింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు చైర్మెన్‌లుగా ఉంటారు. విద్యాశాఖ సమన్వయంతో అవసరమైన సమీక్షలు జరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి ఇంకా గైడ్లెన్స్ పూర్తిగా రాలేదు. జిల్లా కలెక్టర్‌కి ఫైల్ పెట్టాము. కలెక్టర్ ఆదేశానుసారం కార్యక్రమం ప్రారంభమవుతుంది.

సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తోంది

- రైతాంగ పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండ సెంటర్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ- ప్రజానాట్యమండలి శౌర్యయాత్ర బృందంచే కళాప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దొరలు, జాగిర్దారులు, జమీందారులు గ్రామీణ ప్రజల మాన ప్రాణాలను దోచుకునే వారని అన్నారు. వారిపై చాకలి ఐలమ్మ ఆరుట్ల కమలాదేవి మల్లు స్వరాజ్యం లాంటి వారెందరో వీరులు తిరుగుబాటు చేసి తిప్పికొట్టారని అన్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వంతో తెలంగాణ పోరాటం ఆయుధాలు చేతబట్టి నిజాం రాజును దొరల భూస్వాములను తరిమికొట్టి నారని అన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం మత కొట్లాటగా చిత్రీకరిస్తున్న బీజేపీ విధానాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. 4000 మంది నాటి పోరాటంలో అమరులై, 3 వేల గ్రామాలు విముక్తి చేసి గ్రామ స్వరాజ్యాలు ప్రకటించడం జరిగిందన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, పాక లింగయ్య, దండెంపల్లి సరోజ, బూతం అరుణ, సలివోజు సైదాచారి, గంజి నాగరాజు, కాసర్ల గౌతంరెడ్డి, మధు, సీఐటియు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యురాలు చింతల విజయ, సిపిఎం పట్టణ నాయకులు మన్నె శంకర్, తెలకలపల్లి శ్రీను, రాధాకృష్ణ, మంజుల, బొల్లు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి సీతారాం ఏచూరి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూరు

సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం యావత్ భారత్ రాజకీయాలకు తీరని లోటని, వామపక్ష ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటి గొప్ప నాయకుని కోల్పోయామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం అంతంపేట గ్రామంలో శాఖ మహాసభలకు ప్రారంభ సూచికగా సీపీఐ(ఎం) జెండాను ఆ విష్కరించారు. అంతంపేట గ్రామంలోని మల్ల ప్పనగర్‌లో శాఖ మహాసభలకు ఆయన హాజరై మాట్లాడారు. భారతదేశ రాజకీయాలను గాడిలో పెట్టడంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశ నిర్దేశం చేయడంలో సీతారాం ఏచూరి పాత్ర కీల కమన్నారు. అప్పటి సంకీర్ణ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ కాలంలోప్రభుత్వానికి రాజకీయ విధానం పట్ల అవగాహన కల్పించిన గొప్ప మేధావి అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉపయో గపడాలని, రాజకీయ తీర్మానాన్ని తీసుకురావడంలో, సమాచార హక్కు చట్టం అమలు చేయడంలో, గిరిజన హక్కుల చట్టాలను తీసుకురా వడంలో ఏచూరి పాత్ర మరువలేనిదని ఆయన అన్నారు. అనేకమంది నాయకులు ఏచూరి నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు నడిపారని నేటి తరం నాయకులకు ఏచూరి జీవితం ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. ప్రపంచ దేశాలకు కూడా సలహాలు సూచనలు ఇచ్చేవారని ఆయన అన్నారు.దేశ రాజకీయాల్లోఏచూరి లాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం సిపిఎంకి తీరనిలోటని, ఆయన ఆశయాలు సాధించడం కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కకునూరి నాగేష్, తెలుసూరి సైదులు, దాసరి శ్రీశైలం, గూడెపు మల్లేశం, ముసుకు బుచ్చిరెడ్డి,చంద్రయ్య, పల్లపు శ్రీను, అంతంపేట నూతన గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల వెంకట్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రయివేటు పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి



నవతెలంగాణ-మునుగోడు

ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకిస్తూ సెలవు దినంలో కూడా పాఠశాలలను కొనసాగిస్తున్న ప్రయివేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు, నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారని సమాచారం తెలుసుకుని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను మూసి వేయించి మాట్లాడారు. అంతేకాకుండా ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అమ్మకూడదు అనే నిబంధన ఉన్నప్పటికీ స్థానిక విద్యాధికారుల అండదండలతోటి వీరి యొక్క విద్య వ్యాపారాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని అన్నారు, ఫీజులు నియంత్రణ ఉన్నప్పటికీ అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాయని తెలిపారు , ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ సాగర్, శివ, డివైఎఫ్ఐ నాయకులు పగిల్ల మధును, వంశీ, బిక్షం పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువతి ఆత్మహత్య

- చెట్టుకు ఉరేసుకొని వేలాడి ఉన్న యువతి
- ప్రియుడి కుటుంబ సభ్యులు హత్య చేశారని బంధువులు ఆందోళన



నవతెలంగాణ-మిర్యాలగూడ

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి చెందగా, గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకుని యువతి మృతదేహం లభించిన సంఘటన ఆదివారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలంలోని పక్కపక్క గ్రామాలైన మాన్ తండకు చెందిన మౌనిక 20 పుట్టల గడ్డకు చెందిన నాగు లు గత రెండు, మూడు ఏళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. మౌనిక హైదరాబాదులో ఉద్యోగ ప్రయత్నంలో ఉండగా నాగు తన సొంత గ్రామంలోనే ఉంటున్నాడు. శనివారం నాగు హైదరాబాద్ వెళ్లి మౌనికను తన ఇంటికి తీసుకువచ్చాడు.ఏమైందో ఏమో కానీ తెల్లారేసరికి ప్రియుడి ఇంటి సమీపంలోని పొలంలో చెట్టుకు ఉరేసుకుని మౌనిక ఆత్మహత్యకు పాల్పడింది. మౌనిక ఒంటిపై గాయాలు ఉండటంతో ఆమెను నాగు కుటుంబ సభ్యులే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని మౌనిక బంధువులు ఆందోళనకు దిగారు. పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని నచ్చజెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియాస్పత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వాడపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నబీమోజు గోవిందమ్మ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ కారులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మిర్యాలగూడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నబీమోజు నాగార్జునాచారి తల్లి అయిన అన్నబీమోజు గోవిందమ్మలి (80 ఏండ్లు) వృద్దాప్యంలో శనివారం మధ్యాహ్నం మృతి చెందారు.విషయం తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ప్రగాడసంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అల్గుబెల్లి అమరేందర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీచైర్మెన్, వైస్‌చైర్మెన్లు ధనావత్‌చిట్టిబాబునాయక్, బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాసరెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, పార్టీమండల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్యయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ,డీసీసీ అధ్యక్షులు కేతావత్‌శంకర్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాంనాయక్,నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, జేరిపోతుల రాములుగౌడ్, చిర్ర మల్లయ్యయాదవ్, పునాటి లక్ష్మీనారాయణ, రఘుమారెడ్డి, తలకొల శ్రీధర్‌రెడ్డి, సాధినేని శ్రీనివాసరావు, గంగుల బిక్షం, వెలిచేటి రామకృష్ణ, పిన్నం యాదగిరి, పందిరి వేణు, చామర్తి వెంకటేశ్వర్లు, గుడిసె దుర్గా ప్రసాద్, తీరాందాసు విష్ణు, ఎలాద్రి, నాగేంద్రాచారి, కునాల గోపాల కృష్ణ, మాండన్ హానుమాన్‌సింగ్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, మండలోజు సైదాచారి, విత్రాస్‌థియేటర్ యజమాని రాకేశ్, మురళి చారి,సుంకోజు, కంచి సత్యనారాయణ, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, దోనేటిసైదులు, కపిల్‌స్టోర్ వేణు, రాధాకృష్ణ, ఎలక్ట్రికల్ అసోసియేషన్ బ్రహ్మాచారి, ముక్క ప్రదీప్, అశోక్‌చారి, సారెడ్డి సైదిరెడ్డి, ఏడుకొండలు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచికి పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నార్కట్‌పల్లి మాజీ సర్పంచ్ నాంపల్లి జనార్ధన్ అనారోగ్యంతో బాధపడుతుంటే తన స్వ గ్రామైన గోపలాయపల్లిలోని ఇంటి వద్దకు ఆదివారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చెరుకుపెద్దులు మాజీ వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి మాట్లాడుతూ జనార్ధన్ పార్టీ కోసం, ప్రజా పోరాటాలలో తనచెదరని ముద్రని వేశారన్నారు. నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీకి 14 సంవత్సరాలుగా సర్పంచిగా చేసి నార్కట్ పల్లి అభివృద్ధికి ప్రజలకు ఎంతగానో సేవచెశారని జనార్ధన్ ఇంత అనారోగ్యంతో ఉండి కూడా పార్టీని ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని గుర్తు చేశారనీ చెప్పారు. పరామర్శించిన వారిలో మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, దండు రవి, సీనియర్ నాయకులు మిరియాల రాములు బుల్లెదు సైదులు, మాడగోని సైదులు ఉన్నారు.

మాజీ ఎంపీపీ భర్తపై కత్తితో దాడి !

నవతెలంగాణ-త్రిపురారం



త్రిపురారం మాజీ ఎంపీపీ భర్త అనుముల శ్రీనివాస్ రెడ్డిపై తాగిన మైకంలో ఓ యువకుడు కత్తితో దాడికి పాల్పడిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో నిద్రిస్తున్న అనుముల శ్రీనివాస్ రెడ్డిపై అదే గ్రామానికి చెందిన అనుముల రాజేందర్ రెడ్డి అనే యువకుడు కత్తితో దాడి చేసి 6 నుండి 8 కత్తి పోట్లు పొడిచినట్లు తెలిపారు. బాధితుడు కేకలు వేయడంతో పక్కనే మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి పరిగెత్తుకు వచ్చి కత్తి గాయాలు అయిన శ్రీనివాస్ రెడ్డిని త్రిపురారంలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుంచి మిర్యాలగూడలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిందితుడు రాజేందర్రెడ్డి బంధువు ఒకరు చనిపోగా హైదరాబాదులో పనిచేస్తున్న ఆయన త్రిపురానికి వచ్చి ఆ కార్యక్రమం పూర్తయిన తర్వాత దాడికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. నిందితుడికి వారి పాలోల్లకి భూవివాదాలు ఉన్న నేపథ్యంలో తమకు న్యాయం చేయడం లేదని కక్షపెంచుకొని ఈ దాడికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో బొజ్జగణపయ్యకు పూజలు



నవతెలంగాణ-మాడుగులపల్లి

వినాయక చవితి సందర్భంగా మండలంలోని ఊరువాడలలో అందమైనమండపాలలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని తోపుచర్ల గ్రామంలో ట్యాంక్ బజార్ గణేష్‌ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం కమిటీ సభ్యుడు రాచూరి వెంకన్న-కోటేశ్వరి, రాచూరి రవికుమార్ -సంధ్య, బొడ్డు లింగయ్య -నాగమ్మ, సంకలమద్ది మట్టారెడ్డి-అనసూర్యమ్మ, సంకలమద్ది శ్రీనివాస్ రెడ్డి-పూజిత,బొమ్మపాలెం ఎల్లయ్య-శిరీష దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూజారి మహేష్,విగ్రహదాత కేసాని లక్ష్మయ్య-జయమ్మ, కమిటీ సభ్యులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, కట్టా వెంకటరెడ్డి, గడ్డం శ్యాంసుందర్ రెడ్డి, ఎరెడ్లజానకి రెడ్డి,అంజిరెడ్డి,సతీష్ రెడ్డి, కసిరెడ్డి బిక్షంరెడ్డి,సప్పిడి నాగిరెడ్డి, మారేపల్లి నాగయ్య, సోమయ్య, బొడ్డు లింగయ్య,కారసాని రవీందర్ రెడ్డి, బట్టు సత్యనారాయణరెడ్డి, సంకల మద్ది మధుసూదన్ రెడ్డి,పిట్టల అనిల్, బొమ్మపాలెం రవి, నవీన్, నన్నెబోయిన రమేష్, సైదులు, జానయ్య, సతీష్, నాగరాజు, రామకృష్ణ,రాచూరి రవికుమార్, ఉగ్గం రామకృష్ణ, కట్టా రాఘవరెడ్డి, అనంతారెడ్డి, బొమ్మపాలెం వెంకటయ్య,చంద్రయ్య,రాచూరి అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నకిరేకల్

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులో ప్రతిష్టాపన చేసిన గణపతి విగ్రహాలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే.. కట్టంగూరు మండలం ఈదులూరు, భాస్కర బాయి గూడెం గ్రామాలలో ప్రతిష్టించిన వినాయకుని విగ్రహాల వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈదులూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నార బోయిన వెంకటనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు బిపంగి కిరణ్, కత్తుల శంకర్, చంద్రశేఖర్, బండరాజు, గాదపాక నరేష్, యుగేందర్, పరశురాం, రాజశేఖర్, సైదులు, గణేష్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం విజయవాడ కండ్రిగ ప్రాంతానికి వెళ్లి వరద బాధితులకు సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. విజయవాడలో కురిసిన అకాల వర్షాలకు దిక్కు లేకుండా ఉన్నవారిని ఆదుకునేందుకు మేము సైతం అంటూ ఫౌండేషన్ ప్రతినిధులు సుమారు 300 కుటుంబాలకు బియ్యం, నిత్యవసరాలు, కూరగాయలు, దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్‌తో పాటు పలువురు ఉన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌ది

నవతెలంగాణ-చింతపల్లి



ఎన్నికలు ఇచ్చిన మాట ప్రకారం ఆరు 6 గ్యారంటీలను... అమలు చేసే ఘనత కాంగ్రెస్ అని ఆ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం అన్నారు. చింతపల్లి మం డలంలోని కురుమేడు గ్రామపం చాయతీ కార్యాలయం ముందు గృహజ్యోతి సబ్సిడీ ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో రైతు రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రైతురుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు.రైతులను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు.ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రివర్గ విస్తరణలో గిరిజన మంత్రి ఇచ్చినట్టయితే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురుమేటి బజారు,ఏకుల జంగయ్య,గునిగంటి కృష్ణయ్య గౌనిజైహింద్, కొప్పులరాములు, అలవాల రాఘవులు, గోరటి యాదయ్య, మహిళలు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-చండూరు

నల్గొండ జిల్లాలోనే 2024 బీజేపీ సభ్యత్వ నమోదులో చండూర్ మున్సి పాలిటీ ముం దంజలో ఉన్నందుకు గాను చండూరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్‌ను ఆ పార్టీ తెలంగాణ ఇన్చార్జి, కర్ణాటక ఎమ్మెల్యే అభయ్ పాటిల్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్,జిల్లా సభ్యత్వ ప్రముఖ్ విద్య సాగర్ రెడ్డి,ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పోతపాక సాంబయ్య,అసెంబ్లీ కో కన్వీనర్ కాశాల జనార్ధన్ రెడ్డి,మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | సెప్టెంబర్ 16, 2024 | www.navatelangana.com

కుల మతాలకతీతంగా గణేష్ నవరాత్రులు

- సీనియర్ జడ్జి భవ్య శ్రీ



నవతెలంగాణ-కోదాడటౌన్

కులమతాలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయం అని కోదాడ సివిల్ జడ్జి భవ్యశ్రీ అన్నారు. కోదాడ పట్టణంలోని గోల్డెన్ సిటీలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రులలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లోముఖ్య అతిథులుగా సీనియర్ జడ్జి భవ్య శ్రీ వారి తల్లిదండ్రులు మధు కరుణశ్రీలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వైట్ హౌస్ భాస్కర్ సుదర్శన్ రెడ్డి అంజిబాబు రవీందర్ రెడ్డి బాబురావు రామకృష్ణ రామిరెడ్డి పాల్గొన్నారు.

దామన్న ఆయురారోగ్యాలతో ఉండాలి

25వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జి కోడి శివ



నవతెలంగాణ-సూర్యాపేట

విగ్నేశ్వరుడి ఆశీస్సులతో మాజీమంత్రి దామోదర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని 25వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి కోడి శివ అన్నారు. దామన్న పుట్టినరోజు పురస్కరించుకుని ఆదివారం స్థానిక 25వ వార్డులో గణేశ్ విగ్రహం వద్ద నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి హెూమం అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్న మా దైవం దామన్న అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు రాడికల్స్ యూత్ సభ్యులు నేతి వేణు, పెండ్యాల మణి, మహేష్, శబరి, నరేష్, కార్తీక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి ఏచూరి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-అర్వపల్లి

సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం యావత్ భారత రాజకీయాలకు తీరనిలోటని వామపక్ష ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటి గొప్ప నాయకుల్ని కోల్పోయామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో నిర్వహించిన సంతాప సభకు ఆమె హాజరై మాట్లాడారు. భారతదేశ రాజకీయాలను గాడిలో పెట్టడంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయడంలో సీతారాం ఏచూరి పాత్ర గొప్పదని, అప్పటి సంకీర్ణ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వానికి రాజకీయ విధానం పట్ల అవగాహన కల్పించిన గొప్ప మేధావి అని వారు కొనియాడారు. ముఖ్యంగా యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పేద, మధ్యతరగతి ప్రజల జీవన పరిణామాలు దృష్టిలో పెట్టుకుని యూపీఏ ప్రభుత్వానికి కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉపయోగపడాలని రాజకీయ తీర్మానాన్ని తీసుకురావడంలో, సమాచార హక్కు చట్టం అమలు చేయడంలో, గిరిజన హక్కుల చట్టాలను తీసుకురావడంలో సీతారాం ఏచూరి పాత్ర మరువలేనిదని వారు అన్నారు. ప్రస్తుతం మతోన్మాదం పెరుగుతున్న క్రమంలో దేశానికి రాజకీయ విధానం పట్ల, మతోన్మాద భావజాలాన్ని అడ్డుకట్ట వేయడం విషయంలో కీలకమైన గొప్ప నాయకుడు దూరం కావడం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని లోటని వారు అన్నారు. అదేవిధంగా అనేకమంది మహా నాయకులు





ఏచూరి నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు నడిపారని నేటితరం నాయకులకు ఏచూరి జీవితం ఆదర్శప్రాయంగా ఉండాలని ప్రపంచం గర్వించే గొప్ప నాయకుడు ఏచూరి అని వారు అన్నారు. అనంతరం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. పార్టీ మండల కార్యదర్శి వజె శ్రీనివాస్, అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టియాదగిరిరావు, జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు వజ్జ వీరయ్య యాదవ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు శిగా వెంకన్న, శాఖ కార్యదర్శి జమ్మిడ గుండ్ల కృష్ణయ్య, నాయకులు వజ్జ వెంకన్న,సంపతి వెంకన్న,వజ్జా వినయ్,పోలు దాసు జానయ్య, పల్సా భద్రయ్య,వజా సైదులు,మర్రి సైదులు, వజ్జే సాయి, రమావత్ రాములు,జే సుధాకర్, రమావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్:

సీతారాం ఏచూరి మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి బోయిన హుస్సేన్ అన్నారు. మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో ఆదివారం సీతారాం ఏచూరి చిత్రపటానికి ఆయన నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆయన మరణం తీరని నష్టమని అన్నారు. వారికి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు తంగెళ్ల వెంకటచంద్ర, శాఖ కార్యదర్శి మాడూరి నర్సిమాచారి, శాఖ సభ్యులు తంగేళ్ల గోపరాజు, పోరుపల్లి శ్రీనివాస్, కట్టా కృష్ణారావు, నూకల అంజయ్య, కట్ట చినగోపాలరావు, మల్లమ్మ, అన్నపూర్ణ, దుర్గమ్మ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్:

సీతారాం ఏచూరి అకాల మరణం పార్టీకి తీరని లోటు అని సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రాపురం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభలో వారు మాట్లాడారు. ఈ సభకు శాఖ కార్యదర్శి జనగం సత్తయ్య అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చెరుకు సత్యం మండల కమిటీ సభ్యులు పొదిల అంజయ్య, కాంగ్రెస్ నాయకులు ఉండగాని భిక్షం, పగడోజు మల్లేష్, సిపిఎం గ్రామ నాయకులు నర్రా అంజయ్య, మొదల వెంకన్న, చింతల సైదులు, నల్లగంటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.





సాయుధ పోరాట యోధుల ఆశయ సాధనకు కృషి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని వెంకెపల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన నాటి నైజం సర్కారు, రజాకార్లకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో బండెనుక బండి గట్టి ఏ బండ్లే పోతావ్ కొడుకో నైజాం సర్కరోడా అనే పాట స్వయంగా రచించి పాడిన బండి యాదగిరి (అలియాస్ నాగెళ్ళ యాదగిరి) విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ర్యాలీతో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బత్తుల జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన అమరవీరుల కుటుంబ సభ్యుల సన్మానోత్సవ సభలో అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు శాల్వాలతో ఘన సన్మానం చేశారు. నాటి పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భీమిరెడ్డి నరసింహారెడ్డి కామ్రేడ్ తోట్ల మల్సూరు మనుషులతో కలిసి ఆ గ్రామానికి చెందిన కామ్రేడ్ కట్ట రాజి రెడ్డి, దాసరి కోటయ్యసై రెడ్డి చిన్న మల్లారెడ్డి పాల్వాయి ఎల్లయ్య కొప్పుల మల్లారెడ్డి దూదిగాం వెంకటయ్య భాత్క రాజమల్లు లతోపాటుసుమారు 20 మంది నాయకులు సాయుధ పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. నేడు బీజేపీ నాటి నైజం సర్కార్ కన్నా ఎక్కువగా ప్రజల సొమ్ము దోసుకుంటుందని ప్రతి వస్తువు కొనుగోలుపై కనపడకుండానే విపరీతమైన పన్నును వసూలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, కోట గోపి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి, జిల్లా కమిటీసభ్యులు పులుసు సత్యం కందాల శంకర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్ మండల నాయకులు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చూడి మధుసూదన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ తోణుకునూరి ఉప్పలయ్య నాయకులు దూదిగామ్ చిన్న మల్లయ్య వెంకటయ్య, శ్రీరంగం ప్రవీణ్ కేతమ్మ కలమ్మ పాల్గొన్నారు.

ప్రవీణ్ కుటుంబానికి కలెక్టర్ పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



గత నెల అమెరికాలో స్విమ్మింగ్ పూల్‌లో ప్రమాదవశాత్తు మరణించిన ఆత్మకూరు ఎస్ మండలం పాతర్ల పహాడ్ గ్రామవాసి తప్సి ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి సిద్ధార్థ కళాశాల పూర్వ స్నేహితులు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా తప్సి ప్రవీణ్ స్నేహితుడు చామకూరి శ్రీధర్ ఐఏఎస్ మాట్లాడుతూ ఒక మంచి స్నేహితుడిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. వారు లేని లోటు పూడ్చలేనిదని, వారి కుటుంబానికి తమ స్నేహితుల తరపున తల్లిదండ్రులకు సాయంగా లక్ష రూపాయలు అందించినట్టు తెలిపారు. ప్రవీణ్ తల్లిదండ్రులకు అన్నివేళలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమములో సిద్ధార్థ కాలేజ్ మాజీ డైరెక్టర్ ఫిజిక్స్ లెక్చరర్ మెంచు శ్రీనివాస్ , సీవి వీరభద్రం, నాగేశ్వరరావు, ఆకుల సుమన్ ,గుణగంటి నగేష్ ,సంజీవరెడ్డి ,యాకయ్య చంద్రశేఖర్ రెడ్డి ,కిషోర్, బొమ్మగాని ,రాకేష్ ,గద్దల చంద్రశేఖర్, మొండి కత్తి నవీన్, సుధీర్ ,కార్తీక్, నాగరాజు, భాస్కర్, రవీందర్ రెడ్డి ,శ్రావణ్, యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుని పూజలు

నవతెలంగాణ-మద్దిరాల



మద్దిరాల మండల కేంద్రం రాయల్ కింగ్స్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లుట్ల రాజు కుటుంబ సభ్యులతో ఘనంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అనంతరామశాస్త్రి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నెల్లుట్ల రమేష్ లింగమ్మ, నెల్లుట్ల కృష్ణ సుమలత, నెల్లుట్ల రాజు సునిత, నెల్లుట్ల నవీన్ స్వప్న, నెల్లుట్ల సాగర్ కావ్య, ఉదయ్, నటరాజ్, అఖిల్, నిఖిల్, నేహశ్రీ, జశ్విని, నివేదిత, రన్ వీర్,అమూల్య, యువాన్ష్, పునర్వి కమిటీ సభ్యులు ఉపేందర్, గణేష్, శివ, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుంటుబడిన గ్రామల అభివృద్ధి

- సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్ కే యాకూబ్


నవతెలంగాణ-గరిడేపల్లి



సర్పంచులు లేక గ్రామల అభివృద్ది కుంటుబడిపోతుందని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్ కే యాకూబ్ డిమాండ్ చేశారు. ఆదివారం గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్‌లు లేక పారిశుధ్యం పడేసిందని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి పాటు పాటుపడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా కొత్త పెన్షన్లకు అప్లికేషన్ ఇవ్వకపోవడం పాత పెన్షన్స్ పెంచకపోవటం దురదృష్టకరం అన్నారు.గ్రామాల అభివృద్ధికై అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరారెడ్డి రేవూరి,తిరపయ్య,చిలక గామయ్య, మార్కపొడి వీరస్వామి,కోట సైదయ్య,నాగలి రాంబాబు, కందుకూరి శ్రీనివాస్,నాగవెల్లి పుల్లమ్మ,చిన్నపంగు వెంకన్న,బిక్షమా రెడ్డి పాల్గొన్నారు.

భారీ గణనాథుని వద్ద అన్నదానం

నవతెలంగాణ-సూర్యాపేట



కోట మైసమ్మ యూత్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక మెయిన్ రోడ్ నుండి కూరగాయల మార్కెట్‌కు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన భారీ గణేష్ విగ్రహం వద్ద నూర్ బాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీర ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించి ఆయన మాట్లాడారు. వినాయకుని వద్ద 251/- కూపన్ తీసుకున్న వారికి డ్రా తీసి డబల్ డోర్ ఫ్రిడ్జ్ బహుమతిగా అందజేస్తామని కమిటీ సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో దండు రేణుక, కోట మైసమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు నల్లమేకల హిమసాగర్, వాడపల్లి మల్లికార్జున్, ఉత్తీర్ల ధరణి, బండి కమల్, పఠాని జీవన్, కొత్త మల్లి, ఇండ్ల నాగరాజు, సారగండ్ల రాజు, కోల సాయి, నల్లగంతుల సాయి, దొండ శ్రీను పాల్గొన్నారు.

గండ్లను పూడ్చి.. సాగు నీరందిస్తాం

- ఎన్ఎస్పీ కాలువ పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ తెగిపోయిన ప్రాంతాన్ని నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది ప్రకృతి వైపరీత్యం ఆటువంటి వైపరీత్యం సంభవించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద స్పందించిందని అన్నారు. ఈ తరహాలో ఇంతగా స్పందించి నష్టనివారణతో పాటు సహాయక చర్యలు చేపట్టిన ఏకైక ప్రభుత్వం ఇది అని ఆయన అన్నారు.ఇంతకు ముందెన్నడూ ఈ తరహాలో సకాలంలో స్పందించిన ప్రభుత్వమేది లేదన్నారు.వర్షపు బీభత్సానికి 10,300 కోట్ల నష్టం సంభవించిందని ఆయన వెల్లడించారు. భారీ నుండి అతి భారీ వర్షాలతో ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట జిల్లా హుజుర్నగర్, కోదాడ లలో భారీ నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలువలు,చెరువులు కలిపి మొత్తం 773 చోట్ల గుండ్లు పడడంతో పాటు దెబ్బ తిన్నాయని ఆయన తెలిపారు. జరిగిన నష్టం వివరాలను కేంద్రానికి నివేదించమన్నారు. కేంద్రం సహాయం అందినా అందక పోయినా రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ పనులను వేగవంతం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్కలతో పాటు రాష్ట్ర క్యాబినెట్, ఇతర ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయికి చేరుకుని నష్ట నివారణ చర్యలు చేపట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. సాగర్ ఎడమ కాలువను వారం రోజుల్లో పునరుద్దరిస్తామన్నారు. కాగితం రామచంద్రా పురం ,రెడ్లకుంట మేజర్ పనులను వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. అదే విదంగా హుజుర్నగర్ మండలం కరక్కాయలగూడెం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌ను మూడు రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు. రాత్రింబవళ్ళ పనిచేసి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేసేందుకు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు.ఇదే విపత్తుకు గండ్లు పడి దెబ్బతిన్న చెరువుల మరమ్మతులకు నిధులు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. కాగితంరామచంద్రాపురం సాగర్ ఎడమ కాలువతో పాటు రెడ్లకుంట మేజర్ ,ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లకు 3 కోట్ల 40 లక్షలు విడుదల చేశామన్నారు.అదే విదంగా చౌటపల్లి,బురుగడ్డ ,మామిళ్ల చెరువు లతో పాటు నారాయణ పురం చెరువు,నాగులచెరువులకు 15 కోట్లు నిధులు విడుదల చెయ్యడంతో పాటు పనులు ప్రారంభించమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ విశ్వాసంతో ముందుకు పోతుందన్నారు.రైతాంగం నష్ట పోకూడదు అన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమన్నారు.పంట నష్టం జరగకూడదన్న తలంపుతోతే తానే స్వయంగా రంగంలోకి దిగి పనులను పరిశీలిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.వరదలతో నష్టపోయిన పంటలకు తగిన నష్టపరిహారం చెల్లిస్తామన్నారు.ఇళ్ళు కూలి పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ ఉంటుందన్నారు.వరదల్లో ప్రాణనష్టం సంభవించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు మంజూరు చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వారి వెంట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పలు శాఖ అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిలుకూరు: అతివృష్టి కారణంగా గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పడిన గండ్లను పూడ్చి వీలైనంత త్వరగా రైతులకు సాగునీరు అందిస్తామని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆర్లగూడెం కరక్కాయల గూడెం మేజర్ కాలువలకు పడిన గండ్లను పరిశీలన చేసి పనులను వేగవంతం చేయాలని సూచించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు ఎడవెల్లి పుల్లారావు పొందూరి రమేష్ ఎస్. కె హస్నా సాగర్ల నాగేశ్వరావు గంటం వీరనారాయణ రాయబారపు వెంకటేశ్వర్లు గొర్రె హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ రూరల్: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు హుజూర్‌నగర్ మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామ సమీపంలో అధిక వర్షాలతో ముక్త్యాల బ్రాంచి కాల్వకు పడిన గండిని మూడు రోజుల్లో పునరుద్ధరిస్తామని భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలో అధిక వర్షాలతో చెరువులకు గండిపడిన పలు ప్రాంతాలను పరిశీలిస్తూ, హుజూర్‌నగర్ మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామసమీపంలో ముక్త్యాల బ్రాంచికు గండి పడిన సమీపంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన కోతి సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముక్ .డీసీయంస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈడుపుగంటి సుబ్బారావు, యరగాని నాగన్న కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్, రామ్‌గోపి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహదినమే

- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు అలుగుబెల్లి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహదినమేనని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు అలుగుబెల్లి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్‌లో పార్టీ పిలుపులో భాగంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్రోహ దినం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అలుగుబెల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజాం రజాకార్ సైన్యాలకు పటేల్ పట్వారి జాగిర్దారులు దేశముకు భూస్వాముల దోపిడి పీడన అణిచివేత వెట్టిచాకిరిలు వ్యతిరేకిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కొనసాగిందని నెహ్రూ పటేల్ సైన్యాలు నిజాం రజాకార్ సైన్యల అరాచకాలను అనిచివేస్తామని పేరుతో వచ్చి హైదరాబాద్ స్టేట్ కమ్యూనిస్టుల చేతిలోకి వెళ్తుందని 4000 మంది పైగా కమ్యూనిస్టులను ఊచ కోత కోశారని ఆయన అన్నారు. తుమ్మల పెన్పహాడ్, కోటపహాడ్ ,పాత సూర్యాపేట, గ్రామాల ప్రజలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో క్రియాశీలకమైన పాత్ర పోషించారని అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని ఆ పోరాట యోధులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క ,పోతురాజు, ప్రతాప్, వాణిశ్రీ ,సంఘం వీరయ్య, కూడిదల నరసయ్య, బాదే రాములు, మేకలు, ఈరయ్య, పిడపర్తి వీరయ్య, వెంకటమ్మ, కొరివి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



లఘు చిత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రముఖ లఘుచిత్ర దర్శక నిర్మాత తిరుప్ ఎర్పుల దర్శకత్వంలో నిర్మిస్తున్న గోకులంలో రాధాగోపాలం లఘు చిత్రం పోస్టర్‌ను కోదాడ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ నాయుడు చేతుల మీదుగా చిత్ర బృందం సభ్యులతో కలిసి విడుదల చేశారు. బొడ్డుపల్లి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత బీసీహెచ్ వెంకటేశ్వర్లు సారధ్యంలో తెరకెక్కనున్న ఈ లఘు చిత్రంలో కందరబోయిన వేలాద్రి, చెన్న లక్ష్మిలు జంటగా నటించనున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ భార్యాభర్తల అనుబంధం తో లఘు చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకొని ప్రేక్షకుల ముందుకు వచ్చే నెల మూడో తారీఖున విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెరా సాంస్కృతిక కళా వేదిక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్, జగనీ ప్రసాద్,పబ్బా గీత,ఓరుగంటి రమా, యాద రాణి, గరినే శ్రీనివాసరావు, రమేష్, పాల్గొన్నారు.

వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలని 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏలుగూరి వీరయ్య గౌడ్ అన్నారు. రాయనిగూడెమ్ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద సాయి గణేష్ ఉత్సవ కమిటీ 30వ వార్షికోత్సవం సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యకుడు ఎలుగూరి సైదులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏలుగూరి వీరయ్య గౌడ్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలలో భాగంగా గ్రామంలో ఏడు చోట్ల తాము విగ్రహాలు నెలకొల్పమన్నారు.వార్డులో ఏడు చోట్ల జరుగుతున్న గణేష్ ఉత్సవాలలో ప్రతి రోజు ఉదయం పూజలు, హెూమం, అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గణేష్ ఉత్సవాలలో అందరూ కలిసి మెలిసి ఎంతో సంతోషంగా గ్రామ ప్రజలు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. దాతల సహకారంతో గ్రామపంచాయతీ వద్ద 600 మంది భక్తులకు అన్నదానం ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుగూరి వెంకటేశం, యాలగబోయిన మధు యాదవ్, చిత్తలూరు కృష్ణ,మానక ఎల్లయ్య స్వామి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, ,నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, తంగళ్ళ రజనీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,నల్లమేకల సైదులు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ జాతర

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో ప్రతి సంవత్సరం రెండు రోజులు నిర్వహించే ముత్యాలమ్మ జాతరను మొదటి రోజు ముసలి ముత్యాలమ్మ గుడి వద్ద ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు పూర్వకాలం నుండి వస్తున్న ఆచార సంప్రదాయాలన పాటించి ఉదయం నుండి గుడికి భక్తులు పోటెత్తారు సాయంత్రం ప్రభ బండ్లతో ఎద్దుల బండ్లతో ట్రాక్టర్ల పై ప్రభలను అలంకరించి గుడి చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు పోలీసులు కూడా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను కలిసిన డాక్టర్ నగేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్‌గౌడ్‌ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు అందుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

- మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- భువనగిరి అర్బన్

గణనాధుల నిమజ్జనానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. భువనగిరి పట్టణంలో ఉన్న అన్ని భక్త భజనమండలిల సభ్యులు,యువకులు సంతోషంగా జరుపుకోవాలని, అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా చూడాలని కోరారు.గణనాధుల నిమజ్జనానికి పెద్ద చెరువులో హెవీక్రేన్లను ఏర్పాటు చేశామన్నారు.నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా భువనగిరి మున్సిపాలిటీ ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అడ్వైజర్ల శ్రీనివాస్‌గౌడ్, దేవరకొండ నర్సింహాచారి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం, క్యాల నాగరాజు, చందు, జగదీష్ ,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జిట్టా మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వేగుచుక్క

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వేగుచుక్కగా నిలిచి రాష్ట్ర సాధన ఉద్యమ నేతగా మారిన జిట్టా బాలకృష్ణరెడ్డి మరణం తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి తీవ్రమైన లోటని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కన్వెన్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణరెడ్డి సంతాప సభ ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏపూరి సోమన్న తన కళా బృందంతో నివాళులర్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి జిట్టా చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో జిట్టా బాలకృష్ణారెడ్డి తన సొంత ఆస్తులను అమ్ముకొని ఉద్యమాన్ని ఉధృతం చేసి అందర్నిచైతన్యపరిచి రాష్ట్ర సాధన మహోద్యమ నేతగా ఎదిగారన్నారు. జిట్టాకు ఎలాంటి పదవిలేకపోయిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల కోసం ఎంతో కృషి చేశారని, మూసి కాలుష్యపు ప్రాంతాల్లో పాదయాత్ర చేసి ప్రతి గ్రామంలో వాటర్ పీల్టర్ ఏర్పాటు చేసిన ఘనత జిట్టా బాలకృష్ణరెడ్డికే దక్కిందన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని భువనగిరి జిల్లా కేంద్రంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. జిట్టా కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.





జిట్టాకు నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్

జిట్టా బాలకృష్ణారెడ్డికి మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిట్టా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కానీ జిట్టా సంతాప సభలో ఆయన మాట్లాడకపోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరాశ చెందాయి. నివాళులర్పించిన వారిలో మాజీ డిప్యూటీ సీఎం మహమ్మద్ అలీ, మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎంసీ.కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేకానందగౌడ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్యగౌడ్, గాదరి కిషోర్, కూసుకుంట ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, పోత్నక్ ప్రమోద్ కుమార్, జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబసభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



ఉద్యమనేతకు పలువురి ఘననివాళులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి దశదినకర్మకు తెలంగాణ మహిళ సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బూడిదభిక్షమయ్యగౌడ్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆదివారం చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





రెండు గ్రామాల మధ్య వంతెన నిర్మించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి పటేల్‌గూడెం గ్రామానికి వెళ్లే దారిలో వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ ఆదివారం గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు నివాసం వద్ద వినతిపత్రం అందజేశారు.గతంలో రైతుల చందాలు వేసుకొని వంతెన నిర్మించినప్పటికీ ఇటీవల వచ్చిన వర్షం కారణంగా వంతెన కొట్టుకుపోయిందని తెలిపారు. వంతెన నిర్మాణ పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు గాదె సోమిరెడ్డి, మోత్కూర్ ఐలయ్య, దూడల రమేష్, రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు.

అండెం సంజీవరెడ్డికి శాలువాతో ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డిని ఆదివారం ఆయన నివాసం వద్ద ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకానికి సహకరించినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆలేరు పట్టణవర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్,ఓబీసీ పట్టణ అధ్యక్షులు పొరల్ల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జిట్టా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి దశదిన కర్మ కార్యక్రమం బాలకృష్ణారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి జిట్టా ఊపిరి పోసారని అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి తన సొంత ఆస్తులను అమ్ముకొని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం కోసం పనిచేశారని ఆయన సేవలను గుర్తు చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి తండ్రి జిట్టా బాల్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి భార్య సునీత, కుమారుడు వివేకానందరెడ్డి, కుమార్తె ఝాన్సీరెడ్డి, జిట్టా సోదరి, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు కొనసాగిద్దాం



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

అమరుల ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరువదని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు భజన అన్నారు.ఆదివారం మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో నిర్వహించిన మాజీ ఎంపీపీ ఎల్లంకి శ్రీనివాస్ 9వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు.స్మారక స్తూపం వద్ద పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ చిన్నతనం నుండి సంక్షేమ హాస్టల్లో చదువుతూ అఖిలభారత విద్యార్థి సమాఖ్య సంఘంలో పనిచేస్తూ యువజన నాయకునిగా గీత పనివారల సంఘం ప్రజాసంఘాలలో పనిచేసి సర్పంచ్‌లు ప్రాదేశిక ఎంపీటీసీగా ఎన్నికయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, మండల సహాయకార్యదర్శి పొట్ట శంకరయ్య, కలకొండ సంజీవ, సుర్వి నర్సింహ, బద్దుల పెంటయ్యపల్లె సత్తిరెడ్డి, భీమనపల్లి గాలయ్య, గుండు నర్సింహ, కొత్త కృష్ణ, శ్రీనివాస్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కోరారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33 జిల్లాల చైతన్యయాత్ర ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ చీమ శ్రీనివాస్, మహిళా కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జ్యోతిరెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిస్టఫర్, జిల్లా అధ్యక్షులు జోగు అంజయ్యను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్, నాయకులు పటోళ్ల సురేందర్‌రెడ్డి, గగన భాస్కర్, జానకిరెడ్డి, ఈపూరి శేఖర్, ఎమ్‌డి.ఖలీల్, చీమకండ్ల శ్రీనివాస్, కోయగూర బాబు, చీకూరి వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.



గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చింతల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణ హనుమాన్‌వాడలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలేరు మాజీఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌తో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారిని యూత్ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.





అన్నప్రసాద వితరణ


నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మధ్యాహ్నం శ్రీ వామన జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొకట్ల రాజేష్ స్రవంతి లు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తుంగ రవీందర్, బందెలా వినోద్, కూడుదుల రాజు, కొకట్ల కర్ణాకర్, తుంగ సతీష్, తుంగ వేణు, తుంగ కర్ణాకర్, తుంగ స్వామి, తుంగ అక్షయ్, చెవుల రాజు, తుంగ మధు, తుంగ వంశీ, తుంగ శ్రీధర్, ఎడ్ల సాగర్, గోర్ల శ్రీకాంత్, తుంగ మనీకాంత్, తుంగ మనోహర్,తుంగ భరత్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గడపగడపకూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆదివారం సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పూజారి కుమార స్వామిగౌడ్,ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, జిల్లా నాయకులు భోగ శ్రీనివాస్, కుమ్మరింఢ్ల లక్ష్మి, కామిటీ కారి కృష్ణ, తెరాలశంకర్, తండ ప్రశాంత్, సురేందర్‌రెడ్డి, నాయకులు మాసాపేట రాజు,మిట్టపల్లి భాస్కర్‌గౌడ్, నేరెళ్లరాజు,కృష్ణ హరి, ములుగు రాజు,అంకం రాజు,వడ్డేపల్లి కిషన్, శంకర్,మధు,సతీష్‌గౌడ్, సోమిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్ ,స్వామి, శ్రీను,శ్రీకాంత్, పరుశరాములు,భాను,అమరేందర్‌రెడ్డి ,రవి, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో...

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం భువనగిరి మండల అధ్యక్షుడు చిర్కా సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇన్‌చార్జి పట్నం శ్రీనివాస్ హాజరై , మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డేబోయిన వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శులు మాటూరిఅనిల్ గౌడ్, నాగు వినోద్‌కుమార్, సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్, మట్ట అంజనేయులు, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ మణికంఠ, మండల ఉపాధ్యక్షులు సురేష్‌గౌడ్, ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ నగేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు దూసరి గణేష్ ముదిగొండ మహేష్ పాల్గొన్నారు.



భువనగిరిలో..

పంచాయతీల్లో పైసల్లేవు

- నిధులు మంజూరు చేయని ప్రభుత్వం
- అప్పుల పాలైన పంచాయతీ కార్యదర్శులు
- బదిలీతో ఖర్చు చేసిన డబ్బులపై ఆందోళన

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామాలలో సర్పంచుల పదవి కాలం ముగిసిపోవడంతో ప్రత్యక్ష అధికారులకు పరిపాలన బాధ్యతలు అప్పగించారు.ప్రత్యక్ష అధికారులు పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పంచాయతీ పాలన నిర్వహిస్తున్నారు.అయితే అధికారులు పాలనకు ముందే పంచాయతీ ఖాతాలన్నీ ఖాళీగా ఉన్నాయి. కేంద్రం, రాష్ట్రం ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రత్యక్షపాలన మొక్కుబడిగా సాగుతుంది. బొమ్మలరామారం మండలంలోని 34 గ్రామపంచాయతీలు ఉండగా ఫిబ్రవరి నెల నుంచి ప్రత్యక్ష అధికారుల పాలన నడుస్తుంది. పంచాయతీలకు కనీస అవసరాలు తీర్చే బాధ్యత కార్యదర్శులపై పడింది. నిధులు కొరతతో ఒక్కో కార్యదర్శి రూ.లక్షల్లో అప్పులు చేసి ఖర్చు పెట్టారు. పంచాయతీ కార్యదర్శులు బదిలీ కావడంతో ఖర్చు పెట్టిన డబ్బులను ఎలా రాబట్టుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.



మూడు ఖాతాలు ఖాళీ...

ప్రతి గ్రామపంచాయతీలో మూడు రకాల ఖాతాలు ఉన్నాయి. ఒకటి ఆస్తి పన్ను జమ చేసేందుకు ఉపయోగించే ఖాతా.గ్రామాల్లో ఆస్తి పన్ను వసూలు జరుగుతున్నా ఖర్చు నాలుగింతలు ఉండడంతో ఈ ఖాతా ఎప్పుడు ఖాళీగానే ఉంటుంది.రెండో ఖాతా ఎస్ఎస్ఎఫ్‌సీలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి నిధులు.గ్రాంట్లను జమ చేస్తారు.రెండేండ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు.ఈ రెండు ఖాతాల్లో జమయ్యే నిధులను ట్రెజరీ ద్వారా గ్రామపంచాయతీలు డ్రా చేసుకుంటాయి.మూడో ఖాతా 15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేసేందుకు ఉపయోగిస్తారు, కేంద్ర ప్రభుత్వం నేరుగా ఈ ఖాతాలోని ప్రతి రెండునెలలకోసారి నిధులు మంజూరు చేస్తుంది.కేంద్ర నిబంధనల ప్రకారం ఈ నిధులను చేయాల్సి ఉంటుంది.కానీ నెలల నుంచి నిధులు మంజూరు కాలేదు.ప్రత్యక్ష పాలన నుంచి పంచాయతీలో నిధులు కొరత ఉంది జీపీ నుంచి ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు డబ్బులు వేచిచూస్తున్నాం.ఎలాంటి కార్యక్రమాలకైనా కార్యదర్శులు జేబులో నుంచి పెట్టుబడి పెడుతున్నారు.బ్యాంకులో చెక్కులు కూడా పాస్ కావడంలేదు. ఇలా దాదాపు మేజర్ మైనర్ గ్రామపంచాయతీలలో రూ.లక్షకు పైగా ఖర్చు పెడుతున్నామంటూ పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | సెప్టెంబర్ 16, 2024 | www.navatelangana.com

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-మాడుగులపల్లి:



విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. గ్రామానికి చెందిన కొండ ఎల్లయ్య గేదె రోజు లాగానే చెరువు సమీపంలో మేతమేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి అక్కడికి అక్కడే గేదె మరణించినది. గేదెకు మూడు రోజుల దూడ కలిగి ఉన్నది. సుమారుగా గేద విలువ 80,000 ఉంటుందని ఎల్లయ్య తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



నల్లగొండ క్లాక్‌టవర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ పేరును హైదరాబాద్ లోని కోటి మహిళా కళాశాలకు పెట్టడం పట్ల ఆదివారం తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌టరెడ్డి చిత్రపటానికి నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్లో రజకులు పాలాభిషేకం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ల మురళి, జిల్లా అధ్యక్షులు చిక్కుల రాములు, భవననిర్మాణ అధ్యక్షులు ఆమంచి అంజయ్య, మోడ్రన్ ధోబీఘాట్ ఉపాధ్యక్షులు యలిజాల శంకర్, మేనేజ్మెంట్ దామనూరి శ్రీనివాస్, అక్కెనపల్లి లక్ష్మయ్య, చిలకరాజు యాదగిరి, సట్టు యాదగిరి, మెడికల్ డిపార్ట్మెంట్ కనకయ్య, ఎలిజాల సత్తయ్య, నలపరాజు సైదులు, దుర్గయ్య, చిక్కుల శంకర్, దామర వేణు, దూదిగామ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి మధుసూదన్‌రెడ్డి

- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పాడి రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి గుడిపాటి మధుసూదన్‌రెడ్డి అని రాష్ట్ర రహదారుల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ - రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ -మదర్ డెయిరీపై కాంగ్రెస్ జెండా ఎగరడం సంతోషంగా ఉందని ఆదివారం స్పందించారు.చైర్మెన్‌గా ఎన్నికైనా మధుసూదన్‌రెడ్డి ఒక రైతు, ఆయనకు రైతుల కష్టాలు తెలిసిన నాయకత్వంలో డెయిరీని విజయవంతంగా నడుపుతారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లను అభినందించారు.రాబోయే రెండు మూడు నెలల్లో మదర్‌డెయిరీని అద్భుతంగా తీర్చిదిద్ది పాడి రైతులను లాభాల బాట పట్టిస్తామని తెలియజేశారు.డెయిరీ అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంతకు ముందులా మళ్లీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి మదర్ డెయిరీ నెయ్యి, పాలు, పెరుగు వినియోగించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఫోన్ ద్వారా కోరారు.మదర్ డెయిరీ ద్వారా ఉత్పత్తి అయ్యే పాలు, పెరుగు, నెయ్యి ఇతర వస్తువులను సంక్షేమ హాస్టళ్లు, కళాశాలలు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో వాడేలా మార్గదర్శకాలు జారీచేయాలని,నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రజాప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ మాజీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, డైరెక్టర్లు , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి స్ఫూర్తితో

విద్యార్థి ఉద్యమాలకు సిద్ధం కావాలి

- **20,21,22వ తేదీలలో నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షలు**
- **ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ**

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీతారాం ఏచూరి ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం మిర్యాలగూడ పట్టణకేంద్రంలోని యూటీఎఫ్ ఆఫీస్‌లో జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు సితారాం ఏచూరి మరణం విద్యార్థి ఉద్యమానికి భారత దేశ వామపక్ష ఉద్యమాలకు తీరని లోటన్నారు.ఏచూరి చిన్న తనం నుంచే వామపక్ష ఉద్యమాల్లో చాలా చురుకుగా పని చేసేవారే అని ఏచూరికి నల్లగొండ జిల్లాతో చాలా సంబంధాలు కూడా వున్నాయన్నారు.ఈ సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ ఏచూరి ఇచ్చిన స్ఫూర్తితో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంటులో హక్కుల కోసం , రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు. ఎస్ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్ సైకిల్‌యాత్రలో వచ్చిన సమస్యలను తక్షణమే జిల్లా అధికారులు దృష్టి తీసుకెళ్ళి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంత వరకు నిరంతరం పోరాటం చేయాలని కోరారు. విద్యార్థులు సమస్యలు పరిష్కారం కోరకు ఈ మొద్దునిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కదిలే విధంగా ఈనెల 25న చలో హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి మహాగర్జనకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్,మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కొర్రా సైదానాయక్, రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేశ్, కోరే రమేశ్, ముస్కు రవీందర్, జగన్, వీరన్న, చందు, నవదీప్, ఇద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండగా ఎర్రజెండా

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యురాలు కందాల ప్రమీల**

నవతెలంగాణ- శాలిగౌరారం



పేదలు ఉన్నంతకాలం ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు.ఆదివారం శాలిగౌరారం సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభ నిర్వహించారు.అమరవీరుల స్మారకభవనంలో ఎర్రజెండా పతాకాన్ని నాయకులు డెంకెల లింగయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కావాలంటే పేదల జీవితాల్లో ఆర్థికఅసమానతలు తొలగి జీవన విధానంలో మంచి మార్పు రావాలన్నారు.పేదలు దేశ,రాష్ట్ర సంపదలో తమ వాటాను దక్కించుకోవడం కోసం పోరాటంలో భాగస్వాములై తమ హక్కుల కోసం పేదప్రజలను గ్రామీణ ప్రాంతాలలో చైతన్యం కలిగించాలన్నారు. అణగారిన వర్గాల ప్రజలు ఉద్యమంలో కలిసి రావాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య,నాయకులు మక్కా బుచ్చిరాములు, గుండ్లపల్లి వెంకన్న, బల్లెం ముత్తయ్య ,వెంకన్న, లక్ష్మయ్య, మక్కా మేరమ్మ, బట్టఅవనిజ, రేణుక, శంకరమ్మ, బట్ట చిన్నసైదులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమకేసులతో వేధింపులు సరికాదని ధర్నా



నవతెలంగాణ-చింతపల్లి

అక్రమంగా తమ కుటుంబసభ్యులపై కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని వింజమూరు గ్రామానికి చెందిన మహిళలు ఆదివారం మండలకేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ రాత్రి ఓ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న పలువురు దళితులను అదే గ్రామానికి చెందిన కొంతమంది కులం పేరుతో దూషించారన్నారు.మాదిగకులానికి చెందిన మీరు మా బజారుకు ఎలా వస్తారని అవమానించడంతో ఆ కులానికి చెందిన యువకులు మమ్మల్ని కులం పేరుతో ఎలా దూషిస్తారని ప్రశ్నించారు.దీంతో మమ్మల్ని మీరు ప్రశ్నిస్తారా? అని వారు కర్రలతో దళిత యువకులపై దాడి చేశారని వాపోయారు.ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎమ్మెల్యే,వింజమూరు మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంలో దళిత యువకులపై, వారికి మద్దతు తెలిపిన వారిపై మొత్తం 17 మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అక్రమంగా జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వింజమూరు గ్రామానికి చెందిన నూనె సంతోష, పందుల తిరుపతమ్మ పై పలువురు వ్యక్తులు బీరు సీసాలతో, కర్రలతో దాడి చేసి చంపుతామని వెంబడించి నానా బూతులు తిట్టి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే సీఐ నవీన్‌కుమార్, ఎస్సై యాదయ్య బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అకారణంగా కులం పేరుతో దూషించి, మహిళలపై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించి, మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామన్నారు.

సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

నవతెలంగాణ-మోతె



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బత్తిని పెంటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. పెంటయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడారు అన్నారు. ఈ తెలంగాణ ప్రాంతంలో 4,000 మంది తమ ప్రాణాలను బలిదానం చేశారన్నారు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు కంచి పెట్టారన్నారు 3500 గ్రామాలను ఏట్టి నుండి విముక్తి చేయటం జరిగింది అన్నారు సాయిధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి పార్టీ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే దుర్మార్గమైన పద్ధతికి వడి గట్టిందన్నారు సాయుధ పోరాటం హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా బిజెపి చరిత్రను వక్రీకరిస్తున్నారు అన్నారు సాయుధ పోరాట ఫలితంగా దేశంలో భూసంస్కరణ చట్టం అమలైంది అన్నారు నేటి చరిత్రను వ్యక్తీకరించే బిజెపి తప్పుడు పద్ధతులను ప్రజలు ఎల్లవేళలా ఎండ గట్టాలన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య కిన్నెర పోతయ్య చర్లపల్లి మల్లయ్య బానోతులచ్చిరాం దోసపాటి శ్రీను కుర్రబోయిన మల్సూరు దోసపాటి చిన్న శీను గురజాల నాగయ్య భానోతు వెంకన్న బత్తిని వెంకటేశ్వర్లు బానోతు రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చివ్వేంల గురుకుల విద్యార్థి

నవతెలంగాణ-చివ్వెంల



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చివ్వెంల గురుకుల విద్యార్థి విశాల్ ఎంపికయ్యారు. ఈనెల 13న సూర్యాపేట జూనియర్ కాలేజీలో జరిగిన సూర్యాపేట జిల్లాస్థాయి అండర్ 14 అథ్లెటిక్స్ పోటీలలో చివ్వెంల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి జి. విశాల్ 60 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, లాంగ్ జంప్ ,హైజంప్‌లో ప్రథమ స్థానం సాధించాడు. ఈ నెల 19, 20 తేదీలలో హైద్రాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే 10 వ తెలంగాణ రాష్ట్ర సౌత్ జోన్ స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. క్రీడలలో విశేష ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థి విశాల్ ను పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, పీడీ, పీఈటీ, ఉపాధ్యాయులు అభినందించారు.



రోడ్డుపైన గుంతలను పూడ్చిన యువకులు

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని రామాపురం నుండి కోదాడకు మధ్యలో ఉన్న రోడ్డుపై గుంతలను ఆదివారం గ్రామ యువకులు మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుండి నిత్యం అవసరాల కోసం కోదాడకు వెళ్ళవలసి వస్తుందం దున గుంతల వలన ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నమన్నారు. రాజ కీయ నాయకులు గ్రామస్తులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం వలన యువకులు ముందుకు వచ్చి గుంతలను పూడ్చివేస్తున్నామన్నారు. ఈరోజు గుంతలు మరమ్మతులు కూర్చి వేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును పూర్తి చేయాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో పానుగుపాటి రామకృష్ణ వేమూరి వెంకటేష్ వేమూరి నరేష్ పుసులూరి నరేష్ వేమూరి నవీను పుసులూరి గణేష్ అలస కాని ఉమామహేష్ వేమూరి అజయ్ ఎస్. కె అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



27న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం

- **యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు**

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 27న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం విజయవంతం చేయాలని యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉద్యమకారుల చైతన్య యాత్ర ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, అనారోగ్యాలకు గురి అవుతున్న తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా మ్యాని ఫెస్టో లో ప్రకటించిన ఎన్నికల హామీ అయినా తెలంగాణ ఉద్యమ కారులు అందరికి 250 గజాల ఇంటి స్థలం వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ జేఏసీ చైర్మన్, నేటి టీజేయస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మర్జున్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. ఉద్యమ కారుల ఫోరమ్ 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మానం సికింద్రాబాద్ లోని హరి హర కళ భవన్ లో సెప్టెంబర్ 27న జరిగే కార్యక్రమనికి తెలంగాణ ఉద్యమ కారులు అధిక సంఖ్య లో హాజరై విజవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ నాయకులు నారబోయిన కిరణ్, బొడ్డు కిరణ్, దారావత్ నాగేశ్వరావు నాయక్, అంజయ్య, ఏనిగా సంతోష్ రెడ్డి, పడిదల ప్రసాద్, రాష్ట్ర నాయకులు సుదర్శన్ రెడ్డి, గుండేటి ఐలయ్య, సంగిశెట్టి క్రిస్టోఫర్ , కోడి సురేష్,తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జనాలను ప్రశాంతంగా జరుపుకోవాలి: డీఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో గత ఎనిమిది రోజులుగా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని, నేడు నిమజ్జనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ రవి అన్నారు. ఆదివారం స్థానిక 46వ వార్డులో ఆంగోతు భావ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నేడు నిర్వహించే గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దూరప్రాంతాలకు వెళ్లకుండా సూచించిన సమీప ప్రాంతాల్లో నిమజ్జనం చేయాలన్నారు. సూచించిన రూట్ మ్యాప్ ఆధారంగా విగ్రహాలను క్రమ పద్ధతిలో నిమజ్జన ప్రదేశానికి తీసుకువచ్చి నిమజ్జనం చేసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి సుధాకర్, కార్యవర్గ సభ్యులు పబ్బా ప్రకాష్, మాదూరి ఉపేందర్, శ్రీరంగం కళ్యాణ్, చిట్టి పాక రాములు, వెంకటేశ్వర్లు, నర్ర రాఘవరెడ్డి, ఉన్నం సత్యనారాయణ, మద్ది సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం కోటిలింగాల కాలనీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించబడ్డ గణేశుని వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల వల్ల మున్సిపాలిటీ తో పాటు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నాయకులు బత్తుల శ్రీధర్, అనగందుల మల్లేష్, తదితర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా రుద్రాభిషేకం మంచి కార్యక్రమం

- మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



లోక కళ్యాణం కోసం అక్టోబర్ నెల 27న హుజూర్నగర్ పట్టణంలో నిర్వహించే మహా రుద్రాభిషేకం ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం అని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా రుద్రాభిషేకం పోస్టర్లు కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగ సాధువుల ఆధ్వర్యంలో మట్టితో చేసిన శివలింగానికి మహా రుద్రాభిషేకం మహా భస్మభిషేకం లక్ష రుద్రాక్షలు అభిషేకము వంటి కార్యక్రమాలు పట్టణంలో నిర్వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ గెల్లి అర్చన రవి వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మహా రుద్రాభిషేకం నిర్వాహకులు గజ్జి ప్రభాకర్ ఓరుగంటి నాగేశ్వరరావు కీ త మల్లికార్జున్ గుండా శ్రీను కన్నగుండ్ల ఆంజనేయులు ఎడ్ల విజయ్ గీత సుధాకర్ చిట్యాల అమర్నాథరెడ్డి గుండా పనికుమారి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే కమ్యూనిస్టుల కర్తవ్యం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగని రక్షించుకోవడమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని సీపీఐ(ఎం) .రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిఅన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు ఉమ్మడి గ్రామ పంచాయతీ సీపీఐ(ఎం) శాఖల మహాసభలు ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నేడు మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యమన్నారు.మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూ మరొక పక్కన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని ప్రజాసమస్యల పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలుగుతామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఏ రూపం లో వచ్చిన మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్యకర్తలు అహర్నిశలులు పనిచేయాలన్నారు. దేశాన్ని దోచుకుంటున్న బిజెపి, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీయాలు చేస్తుందన్నారు. ఆ రాజకీయాల్లో పడి దేశ ప్రజలు మోసపోవద్దని ప్రజల హక్కులను గుర్తు చేశారు.ఇచ్చిన వాగ్దాన అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీ అమల్లో జరుగుతున్న అవకతవకలు జరక్కుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటల సిద్ధం కావాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల మీద పోరాటాల సిద్ధం కావాలని, ముఖ్యంగా సాగు నీటి సమస్య నియోజకవర్గంలో ఉందని దీనికోసం ధరలకు గిట్టుబాటు కల్పించాలని అలాగే నియోజకవర్గంలో ప్రజలుకుంటున్న స్థానిక సమస్యల మీద కూడా ఉద్యమించాలన్నారు.జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నిజానికి వామపక్ష పార్టీల ప్రధాన నాయకత్వం మరణించినప్పుడు వారి పార్థీవ దేహాలను ఆయా వైద్య కళాశాలలకు దానం చేస్తున్నారని . ముఖ్యంగా సీపీఐ(ఎం)అగ్ర నాయకత్వం జ్యోతిబాసు, బుద్ధదేవ్ భట్టా చార్య, పార్లమెంట్ స్పీకర్ శోమనాథ చటర్జీ, అనిల్ బిస్వాస్, బినోయ్ చౌదరి తదితరులు ఉన్నారన్నారు.సీపీఐ ఎంఎల్ ప్రజాపంధా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణ భౌతికకాయాన్ని కూడా ఆస్పత్రికి ఇచ్చారన్నారు. మరి ఎంతోమంది వామపక్ష నాయకుల పార్థివ దేహాలను వైద్య విద్య, పరీక్షల కోసం వైద్య కళాశాలలకు ఇవ్వడం ఒక పద్ధతిగా జరుగుతుందన్నారు. ఏ మత ఆచారాలకు సంబంధం లేకుండా చావును సైతం సమాజపరం చేయడమంటే ఇదేనని, చనిపోయిన తర్వాత కమ్యూనిస్టుల భౌతికదేహాలు కూడా ఈ సమాజానికి సేవకు ఉపయోగపడేలా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, సమన్వయకార్యదర్శి బొగ్గారపు కృష్ణయ్య, మండల నాయకులు పిల్లుట్ల సైదులు, బొగ్గారపు శ్రీనివాస్, మంగ,గోపి, పెద్దరపు లింగయ్య,బాలాజీ,సత్యనారాయణ, శ్రీనునాయక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మార్క్సిస్టు మేధావి ..

సీతారాం ఏచూరిని కోల్పోవడం బాధాకరం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి. జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రపంచ మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరిని కోల్పోవడం బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు అధ్యక్షతన అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాపసభ నిర్వహించారు. ఈ సంతాప సభలో సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జహంగీర్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి సమనత్వాన్ని కోరే మార్క్సిస్టు, లెనినిస్ట్ సీతారాం ఏచూరి ఆశయ సాధనతో ముందుకు వెళ్లి ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఏచూరి 50 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నారని తెలిపారు. ఆయన చనిపోయినా కూడా భౌతికకాయాన్ని వైద్య విద్యార్థులకు పరిశోధన కోసం అందజేశారన్నారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నేటి సమాజంలో సామాజిక దురాచారాలు, మూఢవిశ్వాసాలు, కుల, మత అంధ విశ్వాసాలను ప్రశ్నించారన్నారు. దేశంలో లౌకికం బలపడేందుకు శాయశక్తులా ఏచూరి కృషిచేశారన్నారు. బలమైన ప్రజా ఉద్యమాలతోనే ఏచూరికి ఘన నివాళు లన్నారు. ఈ సంతాపసభలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి,



అల్మాసిపేట కృష్ణ, నాయకులు బత్తుల లక్ష్మయ్య, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, బొజ్జ బాలయ్య చీరిక అలివేలు, చెన్నబోయిన వెంకటేశం, బొడ్డు రాజు, బొమ్మకంటి కృష్ణ, బాలరాజు, కొండె శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, జక్కిడి రమణారెడ్డి, బత్తుల దాసు, కాసం వెంకటేశం, బాతరాజు దశరథ, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, పొట్ట శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాటం మరువలేనిది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మునగాల



భూమికోసం భుక్తి కోసం పీడత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టుల పోరాటం మరువలేనిదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం జగన్నాథపురంలో తెలంగాణా సాయుద్ధం పోరాటం వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ స్వాములను, రజాకార్ల వెట్టిచాకిరీని ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యం మరువలేనిదని కొనియాడారు. నాటి పోరాటం చారిత్రాత్మ కమైనదని అన్నారు. నాటి పోరా టం వల్ల 10 లక్షల ఎకరాల భూ ములు పేదలు స్వాధీనం చేసుకు న్నారని గుర్తుచేశారు. 3 వేల గ్రా మలలో స్వరాజ్యాలు ఏర్పాట య్యాయని తెలిపారు.ఆ పోరా టంలో, దొడ్డికొమరయ్య, షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య, ముగ్దుమ్ మోహిఉద్దీన్, భీమిరెడ్డి నరసిం హారెడ్డి,మల్లు స్వరాజ్యం లాంటి వారు వీరోచిత ఉద్యమాలు ని ర్వహించారని చెప్పారు. మునగా ల పరగణ ప్రాంతంలో సీమ గుర వయ్య, కేశపోయిన ముత్తయ్య, ఉప్పల రామయ్య యంగలి పాప య్య, గట్టు గోపాలకృష్ణ,నందయ్య , ముదిగొండ వీరయ్య, వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు. .ఆర్థిక అసమానతలకు వ్యతిరే కంగా సామాజిక,కులవివక్ష కు వ్య తిరేకంగా ఆ పోరాటం నేర్పిన అ నుభవాలతో నేటి ప్రజలు దేశ సం పదలో సమాన వాటా కొరకు కుల,మతాలకు అతీతంగా,కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానా ల అమలుకోసం పోరాడాలని సూ చించారు.ఆనాటి పోరాటంతో ఏ మాత్రం సంబంధం లేని నేటి బిజె పీ, ఆర్ ఎస్ ఎస్ సంస్థలు ము స్లిం పాలకులకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపు ని చ్చారు.సెప్టెంబర్ 17 వతేదీ వర కు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని,ఆనాటి సామాన్య ప్ర జలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజేయాలని కోరారు.అంత కు ముందు అమరవీరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అని దివ్యక్షేత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరి యాదగిరిరావు, కోటగోపి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి శ్రీరాములు, పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు వి వెంకన్న, ఎస్‌కే సైదా, విజయలక్ష్మి, కొండారెడ్డి, బచ్చలకూర స్వ రాజ్యం, మండల కమిటీ సభ్యులు ఎం వెంకటాద్రి, బి నాగయ్య, జి వెంకట్ రెడ్డి, ఏ కృష్ణారెడ్డి, గురవయ్య ఖాదర్ పాల్గొన్నారు.

వినాయకుని మండపం వద్ద అన్న ప్రసాదం




నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని భవానీనగర్‌లోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద ఆదివారం నవరాత్రోత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్వేత ప్రియాంక-సుధీర్ దంపతులు, మొగుదాల రమేశ్‌గౌడ్-సాహితీ దంపతులు, నారెడ్డి రాజిరెడ్డి, బత్తులవిప్లవకుమార్-వాణి దంపతులు, రచ్చ వెంకటరమణ-పద్మావతి దంపతులు, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్-పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు వినాయకుని వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్-లత దంపతులు, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు-గాయత్రి దంపతులు, గోశిక వినయ్‌కుమార్, అన్నమోని పాండు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దండ అరుణ్‌కుమార్, మంచికంటి భాస్కర్‌గుప్త, చింతకింది అంజయ్యగౌడ్, బొబ్బిళ్ల మురళి, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పరమేశ్, చింతల తిరుమల్‌రెడ్డి, వరగంటి నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

నాలుగు గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

- ఎగువనుండి 78,752 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నవతెలంగాణ-నాగార్జునసాగర్



శ్రీశైలం జలాశయం నుండి 78,752 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు 4 గేట్లను 5అడుగుల మేర ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రెండు రోజులుగా వరద ప్రవాహం ఇన్ ఫ్లో స్థిరంగా కొనసాగుతుండడంతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ఎగువనుండి వచ్చిన వరద నీటిని వచ్చినట్లు అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,273 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 10,000 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 4679 క్యూసెక్కుల నీటిని, ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 600క్యూసెక్కుల నీటిని రిజర్వాయర్ నుండి మొత్తం 78,752 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

తొలి తరం నాయకుడు వాకిటి సాయిరెడ్డి

సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-చౌటుప్పలరూరల్

చౌటుప్పల్ మండలం మసీదు గూడెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సాయుధ పోరాట యోధుడు వాకిటి సాయిరెడ్డి స్థూపం వద్ద సీపీఐ యాదాద్రి భువనగిరి నల్గొండ జిల్లాల కార్యదర్శి గోదా శ్రీరాములు నెల్లికంటి సత్యం ఆదివారం హాజరై ఆయన స్థూపానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా గోదా శ్రీరాములు నెల్లికంటి సత్యం యాదవ్ మాట్లాడుతూ సాయి రెడ్డి దళములో ప్రత్యక్షంగా పనిచేసే భూస్వాములకు వ్యతిరేకంగా,భూమి,భుక్తి, విముక్తి కోసం పోరాటాలు నిర్వహించి అనేక మార్లు జైలుకు వెళ్లిన చరిత్ర సాయిరెడ్డికి ఉన్నదని గుర్తు చేశారు.అదేవిధంగా ఈ ప్రాంత అభివృద్ధికై ఫిలాయిపల్లి కాలువకోసం రైతుల పక్షాన నిలబడి నిరవధిక సమ్మె చేసి పాలకవర్గాలను మెడలు వంచి ఆ ప్రాంత గ్రామాలకు కాలువలను తవ్వే వరకు అధికారుల వెంటబడి సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య యాదవ్ సిపిఐ చౌటుప్పల్ నారాయణపురం మండలాల కార్యదర్శులు పల్లె శేఖర్ రెడ్డి దుబ్బాక భాస్కర్,కలకొండ సంజీవ సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి నాయకులు పిల్లి శంకర్, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్ యాదవ్, సీపీఐ(ఎం) నాయకులు, మాజీ ఎంపీపీ మర్రి రాంరెడ్డి వాకిటి అమర్నాథ్‌రెడ్డి,ఉడుత రామలింగం, టంగుటూరి రాములు,రొండి నరసింహ, దాసరి అంజయ్య, డి.యాదయ్య,కే.పాపయ్య, రోషినాగారి అంజయ్య, మహంకాళి, మసీదుగూడెం మాజీ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, సాయిరెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



బీర్ల ఫౌండేషన్ నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-గుండాల

మండలంలోని వెల్మజాల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్‌ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఆయనకి గ్రామస్తులు డప్పు చప్పుళ్ళతో,కోలాటాలతో పెద్ద ఎత్తున్న ఘన స్వాగతం పలికారు.అనంతరం వెల్మజాల గ్రామంలోని క్రిస్టియన్ సభ్యులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆయన్ను సన్మానం చేశారు. మండలంలోని వెల్మజాల, మాసాన్‌పల్లి,రామారం,గుండాల,నూనెగూడెం గ్రామాల్లోని పలు వినాయకుడి మండపాలలో ఆయన భక్తిశ్రద్దలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. వెల్మజాల, మాసాన్‌పల్లి, గుండాల గ్రామాల్లో దాస సుబ్రహ్మణ్య ప్రసాద్,దేవనబోయిన ఐలయ్యలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.

కోలాట కళాకారులకు చీరలు పంపిణీ

మండలంలోని వెల్మజాల గ్రామంలోని కోలాట కళాకారులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొరిగాల ఉపేందర్ గౌడ్ సహకారంతో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరిగౌడ్, కాంగ్రెస్‌జిల్లా ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మన్ లింగాల బిక్షం గౌడ్,రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండి షర్ఫోద్దీన్ నాయకులు ఇమ్మడి దశరథ గుప్తా,పొన్నగాని నారాయణ గౌడ్,మంద రాములు, సంగి భాస్కర్,శ్రీనివాస్,కేమిడీ రవికుమార్,దార సైదులు,మచ్చ నాగిరెడ్డి,రామచంద్రయ్య,వెంకన్న, మద్దెపురం పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధివినాయక వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నాయినవానికుంట గ్రామంలో ఆదివారం విగ్రహదాతలు గ్రామానికి చెందిన వెటర్నరీ డాక్టర్ మూల విక్రమ్‌రెడ్డి, పూజిత దంపతులు,వారి తల్లిదండ్రులు మూల శేఖర్‌రెడ్డి, నారాయణమ్మ అందించిన విగ్రహానికి కొట్టె కోటేష్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో సిద్ధివినాయపూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తుల గణపతి నామస్మరణ ఘనంగా చేపట్టారు.గ్రామస్తుల ఆధ్వర్యంలో పురోహితులు శేఖర్‌బాబు సహాయకుల పర్యవేక్షణలో విశేషపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నడ్డి నాగరాజు, లవకుశ, కత్తి జనార్దన్‌రెడ్డి, ఆవుల ముత్యాల్‌రెడ్డి, కూన్‌రెడ్డి విజయేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చెవుల సైదయ్య,తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్ ప్రారంభం



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం స్వాతి హాస్పిటల్ నందు ఆదివారం ఎమర్జెన్సీ సేవలకోసం నూతనంగా కొనుగోలు చేయబడ్డ సాయి అంబులెన్స్‌ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి పట్టణ కేంద్రంలో ఎమర్జెన్సీ సేవలకై అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. అంబులెన్స్ వాహనదారుడు సాయి మాట్లాడుతూ ఎమర్జెన్సీ సేవలకై ఈ నెంబర్‌కి 6281203830 కాల్ చేసి వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ శాగంటి అనసూయ రాములు, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బాకీ సజన్ కుమార్, 4 వార్డ్ కౌన్సిలర్ బత్తుల శ్రీను,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పేరాల నరేష్, బండ్లపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల.రాకేష్, తిరుమలగిరి మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి కందుకూరి విష్ణు కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్,స్వాతి హాస్పిటల్ డైరెక్టర్ శ్యామా సైదీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-వేములపల్లి

మండలకేంద్రంలో ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. 19 ఏండ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు శ్రీకృష్ణ యూత్ సభ్యులు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, గణపతి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అన్న ప్రసాద వితరణకు సాదు కృష్ణమూర్తి సాధు నరేందర్ కుటుంబం సహకారం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ జడ రాములుయాదవ్, నాగవెల్లి శంకర్, సాదుకృష్ణమూర్తి, అల్లాని వెంకన్న రేపాల ఆనంద్, చీదళ్ల శ్రీనివాస్, విగ్రహదాత నాగవెల్లి శ్రీనివాస్, శ్రీకృష్ణ యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణంలో మహబూబ్‌నగర్ జిల్లా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత చిత్రపటానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

ప్రార్థనలు చేస్తున్న హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థన బృందం

నవతెలంగాణ-మిర్యాలగూడ రురల్

ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన బాధితులకు స్థానిక హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్ధన బృందం ఆధ్వర్యంలో ఆదివారం వారి సహాయార్ధంగా విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త, పాస్టర్ ధీరావజ్ హన్యానాయక్ మాట్లాడుతూ విరాళాలు, బియ్యం, బట్టలు, దోమ తెరలు, మందులు, నిత్యావసర సరుకులు అందించడానికి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించామన్నారు. విరాళాలు, నరుకులు అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమాబాయిపాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నూతనకల్ : మండల పరిధిలోని వెంకెపెల్లిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తోణుకునూరి సైదులు గౌడ్‌లు ప్రారంభించి మాట్లాడారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛన చర్యలు జరగకుండా సోదర భావంతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ గణేష్ కమిటీ సభ్యులు తీపిరెడ్డి లింగారెడ్డి, ఆదిరెడ్డి, కుంట పవన్‌రెడ్డి వెంకన్న, చంద్రారెడ్డి సోమయ్య, రాములు, మల్లయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు

వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి సీతారాం ఏచూరి

నవతెలంగాణ-మర్రిగూడ



వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాముల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశ రాజకీయాలలో ఏచూరిది చెరగని పాత్ర అన్నారు.సంకీర్ణ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వానికి రాజకీయ విధానం పట్ల అవగాహన నేర్పిన గొప్ప మేధావి అని కొనియాడారు.యూపీఏ ప్రభుత్వంలో ఉపాధి హామీ చట్టం,సమాచార హక్కు చట్టం,గిరిజన చట్టాలు తీసుకురావడంలో ఏచూరి ది ముఖ్య భూమిక అన్నారు.ఏచూరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటలని ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి సిపిఎం కార్యకర్త కార్మిక,కర్షక,మహిళ హక్కుల కోసం ఏకం కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా మండలంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలు సెప్టెంబర్ 22 నుండి 30 తారీకు వరకు నిర్వహించాలన్నారు..ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య,మైల సత్తయ్య,చెల్లం ముత్యాలు,గిరి విష్ణు, శిరసన వాడ ఎల్లయ్య, పాల్గొన్నారు.